నిపుణ

నమస్తే తెలంగాణ
Telangana Today

పార్లమెంట్ సభ్యులు .. ప్రజలకు బాధ్యులు

పార్లమెంట్ సమావేశాలు

- ఆర్టికల్ 85 ప్రకారం రాష్ట్రపతి పార్లమెంట్ సమావేశాలను సంవత్సరానికి రెండుసార్లు ఏర్పాటు చేస్తారు.
- రెండు సమావేశాల మధ్య కాలం 6 నెలలకు మించరాదు. అయితే సాధారణంగా 3 సమావేశాలు జరుగుతుంటాయి. సమావేశాలపై గరిష్ఠ పరిమితి లేదు.

బడ్జెట్ సమావేశం: జనవరి చివరి వారం/ ఫిబ్రవరి నుంచి ఏప్రిల్ చివరి వారం లేదా మే మొదటి వారం దీర్ఘ కాల సమావేశం
వర్షాకాల సమావేశం : జూలై నుంచి ఆగస్టు
శీతాకాల సమావేశం : నవంబర్ నుంచి డిసెంబర్ అతిస్వల్పకాల సమావేశం

పార్లమెంట్ కార్యకలాపాల నిర్వహణ

- పార్లమెంట్ సమావేశాలను హిందీ లేదా ఇంగ్లిష్‌లో నిర్వహిస్తారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన మొదటి 15 సంవత్సరాల తర్వాత ఇంగ్లిష్ భాష అధికార భాషగా కొనసాగాలంటే పార్లమెంట్ చట్టం చేయాలి. ఈ మేరకు 1963లో పార్లమెంట్ అధికార భాష చట్టాన్ని రూపొందించింది. ఇంగ్లిష్‌ను శాశ్వత అధికార భాషగా మార్చారు.
- స్పీకర్ లేదా చైర్మన్ పార్లమెంట్ సభ్యులు తమ మాతృభాషలో మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలి. దాన్ని తర్జుమ చేసే ఏర్పాట్లు చేయాలి.

పార్లమెంట్ ఉపయోగించే భాష

పార్లమెంట్‌లో రాష్ట్రపతి ప్రసంగం: ఆర్టికల్ 86

- లోక్‌సభను, రాజ్యసభను లేదా రెండు సభలను సంయుక్తంగా సమావేశ పరిచి రాష్ట్రపతి ప్రసంగించవచ్చు.
- లోక్‌సభకు లేదా రాజ్యసభకు గానీ రాష్ట్రపతి సందేశాలను పంపవచ్చు. సభలో చర్చిస్తున్న ఏవైనా బిల్లుల గురించి లేదా మరేదైనా విషయాల గురించి గానీ సందేశాలను పంపవచ్చు. అప్పుడు ఆ సభ సదరు సందేశాల్లోని విషయంపై వెంటనే చర్చించాలి.

పార్లమెంట్‌ను ఉద్దేశించి ప్రత్యేక ప్రసంగం- ఆర్టికల్ 87

- లోక్‌సభ ఎన్నికల అనంతరం పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశం ఏర్పాటు చేస్తారు.
- ఆ సంయుక్త సమావేశంలో రాష్ట్రపతి ఉభయ సభలనుద్దేశించి ప్రత్యేక ప్రసంగం చేస్తారు. ఈ సమావేశాల ఆవశ్యకతను రాష్ట్రపతి వివరిస్తారు.
- అదే విధంగా ప్రతి సంవత్సరం పార్లమెంట్ తొలి సమావేశాల్లో కూడా ఉభయ సభలను సంయుక్తంగా సమావేశ పరిచి రాష్ట్రపతి ప్రసంగిస్తారు. ఈ ప్రసంగంలో ప్రభుత్వ విధానాలు, పథకాలను గురించి సూచన ప్రాయంగా తెలియజేస్తారు.
- ఇది ఒక సంప్రదాయం. రాజ్యాంగ రచన జరిగినప్పుడు ప్రతి సమావేశం ప్రారంభంలోను రాజ్యాంగ పరిషత్ అధ్యక్షుడు ప్రసంగించే వారు.
- అదే విధంగా 1956లో జరిగిన 7వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రతి సంవత్సరం ఒకసారి పార్లమెంట్ ఉభయ సభల్లో రాష్ట్రపతి ప్రసంగిస్తారు. ఈ ప్రసంగంపై లోక్‌సభలో, రాజ్యసభలో చర్చ జరుగుతుంది.
- రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ఉభయ సభలు ఆమోదిస్తే చర్చ ముగుస్తుంది. రాజ్యసభ తీర్మానాన్ని తిరస్కరించినా, సవరణలు ప్రతిపాదించినా ప్రభుత్వంపై ప్రభావం ఉండదు. కానీ లోక్‌సభ తీర్మానాన్ని ఆమోదించకపోయినా లేదా సవరించిన ప్రభుత్వం రాజీనామా చేయాల్సి ఉంటుంది.

పార్లమెంట్‌లో మంత్రులు
అటార్నీజనరల్ హక్కులు- ఆర్టికల్ 88:

- మంత్రులు, అటార్నీ జనరల్ పార్లమెంట్ ఉభయ సభల సమావేశాల్లో పాల్గొనవచ్చు.
- మంత్రులు ఏ సభలో సభ్యులుగా ఉంటారో ఆ సభలో మాత్రమే వారికి ఓటుహక్కు ఉంటుంది. మరొక సభలో ఓటుహక్కు ఉండదు. అటార్నీ జనరల్‌కు ఏ సభలోనూ ఓటుహక్కు ఉండదు.
- ఏ సభలోనూ సభ్యత్వం లేకుండా ఒక వ్యక్తి గరిష్ఠంగా ఆరు నెలల వరకు మంత్రిగా కొనసాగవచ్చు. అప్పుడు అతనికి పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొనడానికి హక్కు ఉంటుంది. కానీ ఓటు వేయడానికి హక్కు ఉండదు.

న్యాయమూర్తుల ప్రవర్తనపై పార్లమెంట్‌లో చర్చించరాదు-ఆర్టికల్ 121

- తమ అధికార విధుల నిర్వహణలో భాగంగా హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ప్రవర్తనపై పార్లమెంటులోని ఏ సభలోనూ చర్చించరాదు. అయితే సదరు న్యాయమూర్తిని తొలగించాలనే అభ్యర్థనను రాష్ట్రపతికి అందజేసిన తర్వాత మాత్రం వారిపై పార్లమెంట్‌లో చర్చించవచ్చు.

పార్లమెంట్ కార్యకలాపాలపై న్యాయస్థానాలు విచారణ జరపరాదు-ఆర్టికల్ 122

- పార్లమెంట్ నిర్వహణ సరిగ్గా లేదనే కారణంతో ఏ న్యాయస్థానం విచారణ చేపట్టరాదు. పార్లమెంట్ సభ్యులు తమ అధికార విధి నిర్వహణలో వ్యవహరించిన తీరుపై కూడా న్యాయస్థానాలకు ఎటువంటి నియంత్రణ ఉండదు.

పార్లమెంట్ సచివాలయ ఉద్యోగులు

- ఆర్టికల్ 98 ప్రకారం పార్లమెంట్‌లోని ఉభయ సభలకు విడివిడిగా సచివాలయ ఉద్యోగులుంటారు.
- ఉభయ సభలలోని సచివాలయ ఉద్యోగుల భర్తీ, ఉద్యోగ నిబంధనలు మొదలైన అంశాలకు సంబంధించి పార్లమెంట్ శాసనాలను రూపొందించవచ్చు.
- పార్లమెంట్ శాసనం చేసే వరకు పార్లమెంటరీ సెక్రటేరియట్ ఉద్యోగుల నియామకం, ఉద్యోగ నిబంధనలకు సంబంధించిన ఉత్తర్వులను రాష్ట్రపతి జారీ చేయాలి. ఆ ఉత్తర్వులను జారీ చేయడానికి ముందు లోక్‌సభ స్పీకర్ లేదా రాజ్యసభ చైర్మన్‌లను రాష్ట్రపతి సంప్రదించాలి.

సభా నాయకులు : leader of the house

- లోక్‌సభ, రాజ్యసభలో వేర్వేరుగా సభా నాయకులు ఉంటారు.
- ప్రధానమంత్రి ఏ సభలో సభ్యుడో ఆ సభకు నాయకుడిగా వ్యవహరిస్తాడు.
- ప్రధానమంత్రి సభ్యుడు కాని సభలో సీనియర్ కేబినెట్ మంత్రి నాయకుడిగా వ్యవహరిస్తారు. ఇతడిని ప్రధానమంత్రి నామినేట్ చేయాలి.
- సభా నాయకుడు ఉపనాయకుడిని కూడా నియమించవచ్చు.

ప్రతిపక్ష నాయకులు

- పార్లమెంట్ ఉభయ సభల్లోను ప్రతిపక్ష నాయకులు ఉంటారు. సాధారణంగా ప్రభుత్వ విధానాలపై నిర్మాణాత్మక విమర్శ చేయడం వీరి విధి
- ఉభయ సభల్లో కనీసం 1/10 వ వంతు సీట్లు సాధించి మిగిలిన ప్రతిపక్ష పార్టీల కన్నా అత్యధిక సీట్లు పొందిన పార్టీ నాయకుడిని ప్రతిపక్ష నాయకుడిగా పేర్కొంటారు.
- జనతాపార్టీ హయాంలో 1977లో ప్రతిపక్ష నాయకులకు చట్టబద్ధ హోదా కల్పించారు. అప్పటి నుంచి ప్రతిపక్ష నాయకులకు కేబినేట్ మంత్రి హోదా కల్పించారు. జీతభత్యాలు కూడా కేబినేట్ మంత్రి వలె ఉంటాయి. అయితే వాస్తవానికి అధికారికంగా 1969లోనే ప్రతిపక్ష నాయకుడిని గుర్తించారు.

పార్టీ విప్

- విప్ అనే పదానికి అధిపతి లేదా ఆదేశం అని అర్థం.
- పార్లమెంటరీ పార్టీ అధికారిని పార్టీ విప్ అంటారు. ఈ అధికారి ప్రతిపక్షంలోను, అధికార పక్షంలోనూ ఉంటాడు. ఆయన అసిస్టెంట్ ఫ్లోర్ లీడర్‌గా ఉంటాడు.
- ఇతని ప్రధాన బాధ్యత పార్లమెంటరీ పార్టీ సమావేశానికి సభ్యులు అందరూ హాజరయ్యేలా చూడటం. ఏదైనా సమస్యపై మద్దతు కూడగట్టేలా చూడటం.
- ఇతను సభ్యుల ప్రవర్తనను పర్యవేక్షిస్తూ, నియంత్రిస్తూ ఉంటాడు.
- ఇతని మార్గదర్శకాలను పార్టీ సభ్యులు తప్పని సరిగా అనుసరించాలి. లేనిచో పార్టీ ఫిరాయింపుల చట్టం ఆధారంగా ఆ సభ్యులు పార్లమెంటరీ సభ్యత్వం కోల్పోతారు.

ఓటింగ్ విధానం, కోరం- ఆర్టికల్ 100

- రాజ్యాంగంలో ప్రత్యేకంగా పేర్కొంటే తప్ప సాధారణ పరిస్థితుల్లో సభలో ఉండి, ఓటింగ్‌లో పాల్గొన్న సభ్యుల్లో మెజార్టీ ప్రాతిపదికపై నిర్ణయించబడతాయి. అయితే, చైర్మన్ లేదా సభాపతిగా వ్యవహరిస్తున్న వ్యక్తి మొదటిసారి జరిగిన ఓటింగ్‌లో పాల్గొనరాదు.
- ఒక అంశంపై అనుకూలంగా, వ్యతిరేకంగా, సమానమైన ఓట్లు పోలయినప్పుడు సభాపతి తమ ఓటు హక్కును వినియోగించి తీరాలి. దీన్ని నిర్ణయాత్మక ఓటు అంటారు.
- లోక్‌సభ లేదా రాజ్యసభలో కొన్ని సీట్లు ఖాళీగా ఉండి ఉండవచ్చు. అంత మాత్రాన సదరు సభల నిర్వహణకు ఎటువంటి అవరోధం ఉండదు.
- ప్రత్యేకంగా పార్లమెంట్ శాసనం చేస్తే తప్ప సాధారణ పరిస్థితుల్లో లోక్‌సభ లేదా రాజ్యసభలకు సంబంధించి ఆయా సభల్లో గల మొత్తం సభ్యుల సంఖ్యలో 10వ వంతు కోరం అవుతుంది. సభా కార్యక్రమాలు సాగాలంటే కోరం ఉండి తీరాలి. అంటే కనీసం 55 మంది లోక్‌సభలో, 25 మంది రాజ్యసభలో ఉండాలి.
- లోక్‌సభ, రాజ్యసభ సమావేశం కొనసాగుతున్నప్పుడు ఏ దశలోనైనా సభలో సభ్యుల సంఖ్య కోరం కన్నా తక్కువగా ఉన్నదని స్పీకర్ లేదా అధ్యక్షుడు గమనించినట్లయితే సభను వెంటనే వాయిదా వేయాలి లేదా కోరం పూర్తి సభను సస్పెండ్ చేయాలి.

రాజ్యసభ అధ్యక్ష, ఉపాధ్యక్షులు: ఆర్టికల్ 89

- భారత ఉపరాష్ట్రపతి రాజ్యసభ ఎక్స్ ఆఫీషియో చైర్మన్‌గా ఉంటారు.
- రాజ్యసభ సభ్యులు తమలో ఒకరిని ఉపాధ్యక్షులుగా ఎన్నుకుంటారు. అంటే ఉపాధ్యక్షుడు తప్పనిసరిగా రాజ్యసభ సభ్యుడై ఉండాలి.

1) ఒక బిల్లును ఆర్థిక బిల్లుగా ప్రకటించడం.
2) ఉమ్మడి సమావేశానికి అధ్యక్షత వహించడం

- ఉపరాష్ట్రపతి రాష్ట్రపతి విధులు నిర్వహించవలసి వచ్చినపుడు, రాజ్యసభ చైర్మన్ విధులను నిర్వహించలేడు.
- రాజ్యసభ చైర్మన్ అయినప్పటికీ రాజ్యసభ సభ్యుడై ఉండవలసిన అవసరం లేదు.
- లోక్‌సభ స్పీకర్ వలె రాజ్యసభ చైర్మన్‌కి కూడా నిర్ణయాత్మక ఓటు ఉంటుంది.
- ఉపరాష్ట్రపతి అలంకార ప్రాయ అధ్యక్షులు, ఆచరణలో మొత్తం కార్యకలాపాలను రాజ్యసభ ఉపాధ్యక్షుడు నిర్వహిస్తారు.

జీతభత్యాలు

- స్పీకర్ వలె చైర్మన్, డిప్యూటీ చైర్మన్‌ల జీతభత్యాలను కూడా పార్లమెంట్ నిర్ణయిస్తుంది. జీత భత్యాలు భారత సంఘటిత నిధి నుంచి చెలిస్తారు. ఒక వేళ ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతిగా విధులను నిర్వర్తించినపుడు రాజ్యసభ చైర్మన్‌గా జీత భత్యాలు స్వీకరించరు. అయితే ఆ సమయంలో రాష్ట్రపతి జీతభత్యాలను పొందుతారు.

ఉపాధ్యక్ష పదవికి ఖాళీ ఏర్పడటం, రాజీనామా, తొలగింపు- ఆర్టికల్ 90:

- రాజ్యసభ సభ్యునిగా కొనసాగుతూ అర్హత కోల్పోయినట్లయితే, ఆ సభ్యుడు ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేయాలి.
- రాజ్యసభ అధ్యక్షునికి లిఖిత పూర్వకంగా తెలియజేయడం ద్వారా ఉపాధ్యక్షుడు తన పదవికి రాజీనామా చేయవచ్చు.

గ్రూప్స్ ప్రత్యేకం
పాలిటీ

- రాజ్యసభ సాధారణ మెజారిటీ తీర్మానం ద్వారా ఉపాధ్యక్ష పదవి నుంచి తొలగించవచ్చు. అయితే రాజ్యసభలోని మొత్తం సభ్యుల్లో మెజారిటీ సభ్యులు ఈ తీర్మానాన్ని బలపరచాలి
- అయితే ఉపాధ్యక్షుడిని తొలగించాలనుకుంటే అతనికి 14 రోజుల ముందుగా నోటీసు ఇవ్వాలి.

అధ్యక్ష విధులను ఉపాధ్యక్షుడు నిర్వహించడం: ఆర్టికల్ 91

- కొన్ని సందర్భాల్లో అధ్యక్ష పదవికి ఖాళీ ఏర్పడవచ్చు రాష్ట్రపతి విధులను ఉపరాష్ట్రపతి నిర్వర్తిస్తుండవచ్చు. అటువంటి సందర్భాల్లో రాజ్యసభ అధ్యక్షుని విధులను ఉపాధ్యక్షుడే నిర్వహిస్తాడు.
- రాజ్యసభ సమావేశాలు జరుగుతున్నప్పుడు చైర్మన్ లేని సమయంలో సభ నిర్వహణ బాధ్యతను ఉపాధ్యక్షులు స్వీకరిస్తారు.
- ఉపాధ్యక్షుడు అధ్యక్షునికి అధీనుడు కాదు. ఇతను ప్రత్యక్షంగా రాజ్యసభకు బాధ్యత వహిస్తాడు.
- రాజ్యసభ అధ్యక్షుడు సభకు అధ్యక్షత వహించే సందర్భంలో ఉపాధ్యక్షుడు సాధారణ రాజ్యసభ సభ్యుడిగా పరిగణించబడతాడు.
- ఉపాధ్యక్షుడు గైర్హాజరు అయినట్లయితే రాజ్యసభ నిబంధనానుసారం అర్హత గల వ్యక్తి ఉపాధ్యక్షునిగా వ్యవహరిస్తారు.

అధ్యక్ష ఉపాధ్యక్ష తొలగింపు తీర్మానాలు

- రాజ్యసభ సమావేశాలు జరుగుతున్న సమయంలో ఉపరాష్ట్రపతి రాజ్యసభ అధ్యక్షుడిని తొలగించే తీర్మానం పరిశీలనలో ఉన్నప్పుడు, ఆ తీర్మానంపై చర్చ జరిగే సందర్భంలో ఉపరాష్ట్రపతి రాజ్యసభ సమావేశాలకు అధ్యక్షత వహించరాదు.
- రాజ్యసభ ఉపాధ్యక్షుడిని పదవి నుంచి తొలగించే తీర్మానంపై రాజ్యసభలో చర్చ జరిగే సందర్భంలో ఉపాధ్యక్షుడు చర్చలో పాల్గొనవచ్చు. ప్రసంగించవచ్చు అయితే ఓటింగ్‌లో మాత్రం పాల్గొనకూడదు.

నిపుణ — విద్య, ఉద్యోగ సమాచారం

కేవీల్లో బాల్‌వాటిక ప్రవేశాలు

కేంద్రీయ విద్యాలయాల్లో బాల్‌వాటిక 1,2,3ల్లో ప్రీ ప్రైమరీ తరగతుల్లో ప్రవేశ ప్రకటనను కేంద్రీయ విద్యాలయ సంఘటన్ విడుదల చేసింది.

- **ప్రవేశాలు:** కేవీల్లో బాల్‌వాటిక -2024 సంవత్సరానికిగాను
- **కేవీలు:** దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 50 కేవీల్లో బాల్‌వాటిక-1, 445 కేవీల్లో బాల్ వాటిక-3 తరగతులు నిర్వహించనున్నారు.
- **నోట్:** బాల్‌వాటిక-2/3 ప్రవేశాలను ఆయా కేవీల్లో సీట్ల ఖాళీలను బట్టి సీట్లను భర్తీ చేస్తారు.
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఏప్రిల్ 15
- **వెబ్‌సైట్:** http://kvsangathan.nic.in/

కేవీల్లో ప్రవేశాలు

దేశవ్యాప్తంగా ఉన్న కేంద్రీయ విద్యాలయాల్లో ఒకటో తరగతి నుంచి 11వ తరగతి వరకు ప్రవేశాలకు ప్రకటన విడుదలైంది.

- **ప్రవేశాలు:** కేవీల్లో 1-11వ తరగతి వరకు
- **వయస్సు:** ఒకటో తరగతి ప్రవేశాలు పొందడానికి మార్చి 31 నాటికి విద్యార్థి 6-8 ఏండ్ల మధ్య వయస్సు కలిగి ఉండాలి.
- **ఎంపిక:** కేవీ నిబంధనల ప్రకారం ప్రయారిటీ కేటగిరీ సిస్టమ్ ప్రకారం సీట్లను కేటాయిస్తారు. సీట్ల సంఖ్య కంటే దరఖాస్తులు ఎక్కువగా వస్తే లాటరీ పద్ధతిలో విద్యార్థులను ఎంపిక చేస్తారు.
- **దరఖాస్తు:** ఏప్రిల్ 1 నుంచి ప్రారంభం
- **చివరితేదీ:** ఒకటో తరగతికి ఏప్రిల్ 15, 2-10వ తరగతి వారికి ఏప్రిల్ 10
- **వెబ్‌సైట్:** https://kvsangathan.nic.in/

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- డీఎస్సీ.. తెలంగాణ చరిత్ర, టెట్.. పెడగాగి కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

తెలంగాణ జనసభ ఏ పేరుతో ర్యాలీలు, సదస్సులు నిర్వహించింది?

గ్రూప్స్ ప్రత్యేకం
తెలంగాణ చరిత్ర

1. **కింది వాటిలో సరికాని వాక్యం గుర్తించండి?**
   1) తెలంగాణ ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ 1988 జూలైలో ఏర్పడింది
   2) తెలంగాణ ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ 'మా తెలంగాణ' అనే పత్రికను ప్రారంభించింది
   3) తెలంగాణ ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ పర్‌స్పెక్టివ్ ఆన్ తెలంగాణ అనే పుస్తకాన్ని ప్రచురించింది.
   4) 'ప్లాష్, ఫెలోమెన్' అనే పత్రికను టి. ప్రభాకర్ ప్రచురించాడు
2. **తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పాటు చేసినవారు?**
   1) మందకృష్ణమాదిగ
   2) గాదె ఇన్నయ్య
   3) గద్దర్
   4) నాగారం అంజయ్య
3. **కింది వాటిలో సరైన వాక్యాలను గుర్తించండి?**
   ఎ) 1997 మార్చి 8,9 తేదీల్లో జరిగిన భువనగిరి సభకు మూలకారణం 1994 మార్చి 8,9 తేదీల్లో జరిగిన ఆంధ్రమహాసభ
   బి) మార్చి 8న జరిగిన సభకు అమరవీరుల ప్రాంగణంగా నామకరణం చేశారు
   సి) ఈ సభలో ప్రొఫెసర్ జయశంకర్ సాగునీరు ప్రాజెక్టుల విషయంలో తెలంగాణకు జరిగే అన్యాయాల గురించి ప్రసంగించారు
   డి) మార్చి 8, 9 తేదీల్లో జరిగిన సభకు దగాపడ్డ తెలంగాణగా నామకరణం చేశారు.
4. **తెలంగాణ మహాసభ గురించి సరైన వాక్యాన్ని గుర్తించండి?**
   ఎ) గద్దర్‌పై కాల్పులు జరిపినందుకు నిరసనగా మారోజు వీరన్న అధ్యక్షతన తెలంగాణ మహాసభ సూర్యాపేటలో నిర్వహించారు
   బి) ఈ సదస్సును 'దోఖాతిన్న తెలంగాణ' సదస్సు అంటారు
   సి) ఈ సభలో 16 డిమాండ్లతో 'సూర్యాపేట డిక్లరేషన్' చెరకు సుధాకర్ ప్రతిపాదించారు
   1) ఎ, బి, సి సరైనవి
   2) బి, సి సరైనవి
   3) పైవాటిలో ఏవీ సరికావు
   4) ఎ, బి సరైనవి
5. **1997 నవంబర్ 1న తెలంగాణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ర్యాలీ కింది ప్రదేశాల్లో జరిగింది.**
   1) నిజాం కాలేజీ మైదానం నుంచి సికింద్రాబాద్ క్లాక్ టవర్ పార్క్ వరకు
   2) సికింద్రాబాద్ క్లాక్ టవర్ నుంచి గన్‌పార్క్ వరకు
   3) ఉస్మానియా కళాశాల నుంచి సికింద్రాబాద్ క్లాక్ టవర్ వరకు
   4) సికింద్రాబాద్ క్లాక్ టవర్ నుంచి ఉస్మానియా కళాశాల వరకు
6. **1996-99 మధ్యకాలంలో టీడీపీ ప్రభుత్వంలో రవాణా శాఖ మంత్రిగా పని చేసినవారు?**
   1) కేసీఆర్ 2) జీవన్‌రెడ్డి
   3) పటోళ్ల ఇంద్రారెడ్డి
   4) టి. దేవేందర్ గౌడ్
7. **టీఎస్ఎల్‌పీ గురించి సరైన వాక్యాన్ని గుర్తించండి?**
   ఎ) తెలంగాణ లిబరేషన్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ (టీఎల్ఎస్‌వో)ను 1992 లో కొత్తిరెడ్డి మనోహర్ రెడ్డి ప్రారంభించారు.
   బి) 1993 నవంబర్ 1న టీఎల్ఎస్‌వో ఆధ్వర్యంలో నిజాం కాలేజీ నుంచి గన్‌పార్క్ వరకు భారీ ర్యాలీ నిర్వహించింది.
   సి) 1993లో టీఎల్ఎస్‌వో ఉస్మానియా యూనివర్సిటీలో చిన్న రాష్ట్రాల సదస్సు నిర్వహిస్తే జార్జీ ఫెర్నాండెజ్ హాజరయ్యారు.
   డి) వట్టి కోట ఆళ్వారు స్వామి రచించిన నవల 'ప్రజల మనిషి'ని ఎం.ఎ. తెలుగు సిలబస్‌లో చేర్చాలని టీఎల్ఎస్‌వో డిమాండ్ చేసింది
   1) ఎ, బి, సి 2) బి, సి, డి
   3) పైవన్నీ సరైనవే
   4) ఎ, సి, డి సరైనవి
8. **శాసనసభ సమావేశాల్లో తెలంగాణ అనే పదం వాడొద్దు. వెనుకబడిన ప్రాంతంగా పిలవాలని సూచించిన అప్పటి ఏపీ శాసన సభ స్పీకర్?**
   1) యనమల రామకృష్ణుడు
   2) కోడెల శివప్రసాద్
   3) నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి
   4) దేవేందర్‌గౌడ్
9. **1996 నవంబర్ 1న తెలంగాణ ప్రజాసమితి వరంగల్‌లో తెలంగాణ సదస్సు నిర్వహించింది. ఈ సదస్సుతో సంబంధం లేనివారు ఎవరు?**
   1) భూపతి కృష్ణమూర్తి
   2) ప్రొ. జయశంకర్
   3) కాళోజీ నారాయణరావు
   4) గద్దర్
10. **కింది వాటిని జతపరచండి?**

ఎ) తెలంగాణలో ఏం జరుగుతుంది	1) గాదే ఇన్నయ్య
బి) సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్	2) ఎన్. వేణుగోపాల్
సి) దగాపడ్డ తెలంగాణ	3) జయశంకర్
డి) లేచి నిలిచిన తెలంగాణ	4) మల్లేపల్లి లక్ష్మయ్య

   1) ఎ-1, బి-2, సి-3, డి-4
   2) ఎ-3, బి-4, సి-1, డి-2
   3) ఎ-4, బి-3, సి-2, డి-1
   4) ఎ-4, బి-1, సి-2, డి-3
11. **కింది వాటిలో సరికాని జతను గుర్తించండి?**
   1) తెలంగాణ ప్రగతి వేదిక- రాపోలు ఆనంద భాస్కర్
   2) తెలంగాణ ఐక్యవేదిక - ప్రొ. జయశంకర్
   3) తెలంగాణ మహాసభ - మారోజు వీరన్న
   4) జై తెలంగాణ పార్టీ - పటోళ్ల గోవర్ధన్ రెడ్డి
12. **వరంగల్ డిక్లరేషన్‌తో సంబంధం లేని అంశాన్ని గుర్తించండి?**
   1) 1997 డిసెంబర్ 28, 29 తేదీల్లో హనమకొండలో సభ జరిగింది.
   2) ప్రొ. సాయిబాబా అధ్యక్షతన ఈ సదస్సు జరిగింది
   3) గద్దర్ తనపై కాల్పులు జరిగిన తర్వాత మళ్లీ తెలంగాణ వేదికపైకి వచ్చి పాటలు పాడటం ఈ సభతోనే ప్రారంభం అయింది
   4) మా రోజు వీరన్న ఈ సభలో ప్రసంగించారు
13. **తెలంగాణ కళా సమితి కో-కన్వీనర్**
   1) గద్దర్ 2) విమలక్క
   3) బెల్లి లలిత
   4) రసమయి బాలకిషన్
14. **టీఆర్ఎస్ (బీఆర్ఎస్) పార్టీ ఆవిర్భావం తర్వాత కింది ఏ జిల్లాలో సింహగర్జన సభ ఏర్పాటు చేశారు?**
   1) వరంగల్ 2) నల్లగొండ
   3) మెదక్ 4) కరీంనగర్
15. **కింది వాటిలో సరైన వాక్యం ఏది?**
   ఎ) జి. చిన్నారెడ్డి నాయకత్వంలో 41 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో తెలంగాణ కాంగ్రెస్ లెజిస్లేటివ్ ఫోరం ఏర్పడింది
   బి) కె. జానారెడ్డి నాయకత్వంలో తెలంగాణ ఫోరం ఏర్పడింది
   సి) 2000లో సోనియాగాంధీ తెలంగాణ అంశం మీద ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిషన్‌లో మన్మోహన్ సింగ్, ప్రణబ్ ముఖర్జీ, గులాంనబీ ఆజాద్ ఉన్నారు.
   డి) టి. జీవన్‌రెడ్డి 1997లో అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను గణాంకాలతో సహా వివరించాడు.
   1) ఎ, బి, సి సరైనవి
   2) బి, సి, డి సరైనవి
   3) ఎ, బి, డి సరైనవి
   4) పైవన్నీ సరైనవే
16. **ఒకే ఓటు రెండు రాష్ట్రాలు అనే నినాదంతో కాకినాడ సభను 1997లో నిర్వహించిన పార్టీ ఏది?**
   1) కాంగ్రెస్ (ఐఎస్‌సీ)
   2) బీజేపీ
   3) టీడీపీ 4) సీపీఐ -ఎం
17. **తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయక పోవటాన్ని ఖండిస్తూ ఆలె నరేంద్ర 2001లో బీజేపీ నుంచి బయటకు వచ్చి ఏర్పాటు చేసిన పార్టీ?**
   1) తెలంగాణ రాష్ట్ర సమితి
   2) తెలంగాణ సాధన సమితి
   3) తెలంగాణ ప్రజాసమితి
   4) తెలంగాణ ఉద్యమ సమితి
18. **కింది వారిలో క్విట్ తెలంగాణ నినాదం ఇచ్చినవారు?**
   1) ప్రొ. జయశంకర్
   2) గాదె ఇన్నయ్య
   3) కాళోజీ నారాయణరావు
   4) కేశవరావ్ జాదవ్
19. **తెలంగాణ జనసభ ఏ పేరుతో ర్యాలీలు, సదస్సులు నిర్వహించింది?**
   1) తెలంగాణ ఆకాంక్షలు
   2) ప్రత్యేక తెలంగాణ
   3) ప్రజాస్వామిక ప్రత్యేక తెలంగాణ
   4) దోఖా తిన్న తెలంగాణ
20. **కింది వాటిలో సరైన వాక్యాలను గుర్తించండి?**
   ఎ) 1997 అక్టోబర్ 16న తెలంగాణ ఐక్యవేదిక ఏర్పాటైంది
   బి) తెలంగాణ ఐక్యవేదిక కార్యాలయంగా కొండాలక్ష్మణ్ బాపూజీ తన నివాసమైన జలదృశ్యంను ఇచ్చాడు
   సి) తర్వాత 2001లో ఏర్పడిన టీఆర్ఎస్/ బీఆర్ఎస్ కూడా కొండా లక్ష్మణ్ బాపూజీ టీఆర్ఎస్ కార్యాలయంగా జలదృశ్యంను ఇచ్చారు
   1) ఎ, బి, సి సరైనవి
   2) ఎ, బి సరైనవి
   3) బి, సి సరైనవి
   4) బి మాత్రమే సరైనది
21. **2001 ఏప్రిల్ 27న తెలంగాణ రాష్ట్రసమితి పార్టీ ఏర్పాటు చేసిన సందర్భంగా కేసీఆర్ కింది ఏ నియోజక వర్గానికి ఎమ్మెల్యేగా ఉన్నారు?**
   1) మెదక్ 2) గజ్వేల్
   3) దుబ్బాక 4) సిద్దిపేట
22. **కేసీఆర్ టీడీపీ ఎమ్మెల్యే పదవితోపాటు కింది ఏ పదవికి రాజీనామా చేశాడు?**
   1) శాసనసభ స్పీకర్
   2) రవాణా మంత్రి
   3) శాసనసభ డిప్యూటీ స్పీకర్
   4) శాసనమండలి చైర్మన్
23. **కిందివాటిలో సరికాని వాక్యాన్ని గుర్తించండి?**
   1) 2001 మే 17న కేసీఆర్ కరీంనగర్‌లో సింహగర్జన సభ నిర్వహించారు.
   2) ఈ సభకు హాజరైన జార్ఖండ్ ముక్తి మోర్చా అధ్యక్షుడు శిబుసోరెన్
   3) ఈ సభలో విదర్భ ఉద్యమ నాయకుడు బన్వర్‌లాల్ పురోహిత్ పాల్గొన్నారు.
   4) ప్రొ. జయశంకర్ ఈ సభలో ప్రసంగించారు
24. **తెలంగాణలో టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం తర్వాత వస్తున్న స్పందన చూసి 2001లో చంద్రబాబు కింది ఏ ప్రాజెక్టుకు ఆగమేగాల మీద శంకుస్థాపన చేశారు.**
   1) ఎల్లంపల్లి ప్రాజెక్ట్
   2) దేవాదుల ఎత్తిపోతల పథకం
   3) కల్వకుర్తి నెట్టెంపాడు ప్రాజెక్ట్
   4) శ్రీరాం సాగర్ వరద కాలువ
25. **2001 జూన్ నెలలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కింది వాటిలో సరికానిది?**
   1) ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో టీఆర్ఎస్ పార్టీ గుర్తు రైతు నాగలి
   2) టీఆర్ఎస్ పార్టీ 87 జెడ్పీటీసీ స్థానాలు, 100కుపైగా ఎంపీటీసీలు గెలుచుకుంది
   3) కరీంనగర్, నిజామాబాద్ జిల్లా పరిషత్‌లను గెలుచుకుంది
   4) నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్‌లను గెలుచుకుంది
26. **కింది వాటిని సరైన క్రమంలో అమర్చండి?**
   ఎ) ప్రజా గర్జన
   బి) టీఆర్ఎస్ పార్టీ పల్లెబాట కార్యక్రమం
   సి) తెలంగాణ జల సాధన ఉద్యమం
   డి) తెలంగాణ గర్జన సభ
   1) ఎ, బి, డి, సి 2) ఎ, బి, సి, డి
   3) డి, సి, బి, ఎ 4) డి, ఎ, బి, సి
27. **కింది అంశాలను జతపరచండి**

1) తెలంగాణ ఇన్ఫర్మేషన్ ట్రస్ట్	ఎ) 1997
2) తెలంగాణ స్టూడెంట్స్ ఫోరం	బి) 1998
3) తెలంగాణ ఐక్యవేదిక	సి) 1991
4) తెలంగాణ జనసభ	డి) 1998

   ఎ) 1-డి, 2-సి, 3-ఎ, 4-బి
   బి) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
   సి) 1-బి, 2-డి, 3-సి, 4-ఎ
   డి) 1